క్లుప్తంగా

సాయిబాబా మందిర వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని సాయినగర్ శ్రీషిరిడి సాయిబాబా మందిర 11వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాగడ హారతి, విగ్నేశ్వర పూజ, మూలవిరాట్ సాయి బాబాకు పాలాభిషేకం, అలంకరణ దివ్యద ర్శనం, తీర్థ ప్రసాదం, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. రాత్రి నిర్వహించిన పల్లకి సేవా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుర్రి భూపతిరెడ్డి, వైస్‌చైర్మన్ గొర్రె సుదర్శన్‌రెడ్డి, సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి కోటిరెడ్డి, కోశాధికారి బుర్రి వెంకట్‌రెడ్డి, కాసర్ల నిర్మల పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

నకిరేకల్ : వానాకాలం సీజన్ ప్రారంభంకాను న్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనా లు, ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి యారా శ్రీను కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో యజ్ఞం



యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

చండూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీమ ద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో లక్ష్మీభగవాన్ గహస్థా శ్రమ సేవా సమితి ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి 30వ వార్షికోత్సవాలను శుక్రవారం రాత్రి ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో సుప్రభాత సేవతో పాటు, పంచలోహ విగ్రహానికి అభిషేకం, యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారుల వేదిక జిల్లా కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన సభ్యులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల జిల్లా కమిటీని శనివారం నల్లగొండలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంద సైదులు, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ తాజొద్దీన్, ఉపాధ్యక్షులుగా జిల్లపల్లి ఇంద్ర, మేడి విజయ్, పోషబోయిన ఆంజనేయులు, నామిరెడ్డి నర్సింహారెడ్డి, కోశాధికారిగా నలప రాజు ఎలమంద, కార్యదర్శులుగా పురం రవి, వంగూరు వెంకటేశ్, కొండా పురుషోత్తం, మల పరాజు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరలుగా ఏరుకొండ శంకర్, పగిడిమర్రి నరేష్, ఎండీ ముజీబ్, సభ్యులుగా ఈసం వెంకటేశ్వర్లు, కాశీమల్ల యాదయ్య, కట్టా శ్రవణ్‌కుమార్, గూడూరు వెంకట్‌రెడ్డి, వంగూరు వెంకన్న, సైదులు, నాగరాజును ఎన్నుకున్నారు.

గీత కార్మిక కార్యవర్గం ఎన్నిక

చండూరు(గట్టుప్పల్) : గీత కార్మిక సహకార సంఘం గ్రామ కమిటీ సమావేశాన్ని శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గట్టుప్పల్ గ్రామకమిటీని నల్లగొండ జిల్లా ఎక్సైజ్ అధికారి దశరథ ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పెద్దగోని కుమార్, ఉపాధ్యక్షుడిగా పెద్దగోని ముత్యాలు, కార్యదర్శిగా భీమగాని వెంకటేశం, కోశాధికారిగా మాదగాని రామ స్వామి, సంయుక్త కార్యదర్శిగా పెద్దగోని యాదయ్య, సభ్యులుగా నీల శంకరయ్య, పెద గోని గణేష్, బండారు మల్లేష్, పెద్దగోని రాములు, కర్నాటి అబ్బయ్య ,పెద్దగోని దేవేం దర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, గౌడ సంఘం నాయకులు పెద్దగోని ముత్యాలు, మాదగాని సత్తయ్య, భీమగాని యాదయ్య, పెద్దగోని సత్తయ్య, భీమగాని మల్లేష్, రాఘవేంద్ర, శ్రీనివాస్, గోపాల్, వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహించాలి

మునుగోడు : రాష్ట్రంలో అధికంగా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌గౌడ్ కోరారు. శనివారం మండల కేం ద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణన చేపట్టకుం డా, బీసీల రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే తాము ఆందోళనలు చేప డతామన్నారు. ఆయన వెంట మల్లిఖార్జున్, కృ ష్ణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా వాసవీ మాత జయంతి



రామగిరి(నల్లగొండ) : కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని వాసవీ భవన్‌లో శనివారం వాసవీ కన్యకాపరమే శ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఉదయం గణపతి పూజ, అష్టోత్తరం, పం చామృతాభిషేకాలు, సహస్ర కుంకుమార్చనలు, వడిబియ్యం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సం ఘం పట్టణ అధ్యక్షుడు యామా మురళి, వనమా మనోహర్ నల్లగొండ శ్రీనివాస్, నాంపల్లి నరసిం హ, గుబ్బ శ్రీనివాస్, నల్లగొండ అశోక్, వనమా రమేష్, నీల వెంకన్న, మిరియాల మహేష్, బం డారు హరినాథ్, పారేపల్లి వెంకన్న, పొద్దుటూరు రాజలింగం, వాసా నగేష్, మిట్టపల్లి వాస్తవ్, యామా శారద, వనమా పద్మ, సోమ దీక్షిత, వన మా శ్రీవాణి, రాధా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

బీట్ మార్కెట్ వాసవీ మాత ఆలయంలో..

పట్టణంలోని బీట్ మార్కెట్ వాసవీ మాత ఆల యంలో వాసవీ మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, పుష్పాభిషేకాలు, కుంకుమార్చన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గుడిపాటి సత్యనారాయణ, తేలుకుంట్ల శ్రీనివాస్, మిట్టపల్లి గోవర్ధన్, బండారు వెంకటేశ్వర్లు, ఐత భానుప్ర సాద్, నూనె కిషోర్, కోటగిరి రామకృష్ణ, పారేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ) : పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి



నకిరేకల్ : వాసవీ మాత జయంతిలో పాల్గొన్న వాసవీ క్లబ్ సభ్యులు

నకిరేకల్ : పట్టణంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి104 ఏ వాసవీ క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు వాసవీ మాత పారాయణం, అష్టోత్తరం పూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమలో క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, ప్రోగ్రాం కోఆరి నేటర్ ఉప్పల వెంకటరమణ, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, ప్రతినిధులు బొల్లం కృష్ణమూర్తి, శివకోటి అంజనేయులు, గండా గోపి, వీరవెల్లి రఘునాథ్, రాగ కవిత, బచ్చు శ్రీనివాస్‌లు, మీలా రమాదేవి, సత్యనారాయణ, గుండా సత్యం, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లు ప్రారంభం

రామగిరి(నల్లగొండ) : దోస్త్ ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనందున ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థు లు ఎన్జీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నల్లగొండ ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సము ద్రాల ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మొత్తం 1560 సీట్లు అందు బాటులో ఉన్నాయని, బీఏలో 240, బీకామ్ 420, బీబీఏ 60, బీఎస్సీ లైఫ్ సైన్స్ 360, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ 420, కంప్యూటర్ అప్లికేషన్స్ 60సీట్లు అం దుబాటులో ఉన్నాయన్నారు. ఈ అకడమిక్ ఇయర్ నుంచి నూతనంగా బీకాం ఫైనాన్స్, బీఏ ఈహెచ్‌పీ స్పెషల్ కోర్స్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. www.dost.cgg.gov.in వెబ్‌సైట్ నందు ఈనెల 29తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మే 20నుంచి 30వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ద్వారా కళాశాలను ఎంపిక చేసుకోవాల న్నారు. అడ్మిషన్ల సందేహాల కోసం దోస్త్ కోఆర్డినే టర్ వెంపటి శ్రీనివాసులు 9440838371, హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ రావిరాల రాజశేఖర్ 9985824737కు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులను గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి దుర్గాప్రసాద్

నల్లగొండ టౌన్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావులను గెలిపించాల్సిన అవసరం ఉందని ధర్మ సమాజ్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. మేధావులు తలుచుకుంటే సాధించలేనిది ఏమిలేదని, పట్టభద్రులు వేసే ఓటు దేశ ప్రగతికి ఆయుధంగా మారాలని పిలుపునిచ్చారు. దళిత బహుజన రాజ్యాధికారం సాధించాలంటే విద్యావం తులు అందరూ విజ్ఞానవంతులు కావాల్సిన అవ సరం ఉందన్నారు. పార్టీ ఉమ్మడి జిల్లాల రీజినల్ ఇన్‌చార్జ్ రాంబాబు మాట్లాడుతూ.. ఉస్మానియా సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు బరిగెల దుర్గాప్రసాద్ సీరియల్ నంబర్ 11పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనను గెలిపిం చాలని కోరారు. అనంతరం కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్య క్షుడు నరేందర్, వెంకన్న, శంకర్, జగన్, ఎల్లయ్య, రమేష్, సైదులు, సైదాబాబు, నర్సింగ్, గాలయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నెల్లిబండలో గట్టుజాతర

- ముస్తాబైన శ్రీలింగమంతుల స్వామి, సౌడమ్మ ఆలయాలు
- మూడు రోజుల పాటు ఉత్సవాలు



నెల్లిబండలోని శ్రీలింగమంతుల స్వామి, సౌడమ్మ ఆలయాలు

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామంలో శ్రీలింగమంతుల స్వామి సౌడమ్మ జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. ప్ర తి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ జాతరకు నల్లగొ ండ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. సూర్యాపేట జిల్లా లోని దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర తరహాలో జరిగే ఈ జాతర ఈనెల 19, 20, 21తేదీల్లో ఘనంగా నిర్వ హించనున్నారు. నెల్లిబండ గ్రామంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాతి గుట్టపై లింగమం తుల స్వామి సౌడమ్మలు కొలువై ఉన్నారు. గుట్టపై స్వామివారు స్వయంభువుడిగా వెలిశాడని వందల ఏళ్ల నుంచి ఇక్కడ జాతర జరుగుతున్నట్లు గ్రామస్తు లు చెబుతున్నారు. ఈజాతరలో భాగంగా ఈనెల 19న ఆదివారం రాత్రి 8గంటలకు నెల్లిబండ పరిధిలోని మిద్దగూడెం గ్రామం నుంచి భజన కార్య క్రమాలతో దేవరను గడపగడపకు తిప్పులు భారీ ఊరేగింపుతో గుట్టమీదకు చేరుస్తారు. 20న సోమ వారం ఉదయం 6గంటల నుంచి పూజా కార్యక్రమా లు ప్రారంభించనున్నారు. ఉదయం 7గంటలకు కుంకుమార్చన, కంకణధారణ, 8గంటలకు భోనాలు, సాయంత్రం 5గంటలకు ఆకుపంచమ భోనం, 21న మంగళవారం సాయంత్రం 4గం టలకు పసుపు కుంకుమలతో దేవుడి పటం (చిత్ర పటం) వేయనున్నట్లు, మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరకు భక్తులకు ఇబ్బందులు లేకుం డా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ యానాల యాదగిరిరెడ్డి తెలిపారు.

ఇన్సూరెన్స్ పాలసీ వర్తింపజేయాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న ఏఐఎల్‌యూ సభ్యులు

రామగిరి (నల్లగొండ) : అడ్వకేట్స్ గ్రూప్ ఇన్సూ రెన్స్ పాలసీని 2019 సంవత్సరం తరువాత వచ్చిన న్యాయవాదులకు వర్తింప చేసి హెల్త్‌కార్డులు జారీ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) రాష్ట్ర కమిటీ ప్రతినిధి బృందం సభ్యులు కోరారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో న్యాయశాఖ కార్యదర్శి ఆర్.తిరుపతిని కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జి.విద్యాసాగర్, అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, కోశాధికారి ఈ.వే ణుగోపాల్, ఉపాధ్యక్షురాలు చందాల శైలజ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు, మీ సాల వెంకటేశ్వర్లు, రమేష్‌కుమార్ మక్కడ్, పి.కిషన్ రావు, ఎం.శంకరయ్య, వై.మంజులత ఉన్నారు.

ఎప్‌సెట్ -2024 ఫలితాల్లో 'జాస్రిత' విద్యార్థుల ప్రతిభ



ఫాతిమా



రెహమాన్

నల్లగొండ : అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ప్రక టించిన ఎప్‌సెట్-24 ఫలితాల్లో నల్లగొండ జాస్రిత అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారు. అబ్దుర్ రెహమాన్ 741ర్యాంకు, నిశాత్ ఫాతిమా 1091ర్యాంకులు సాధించారు. శివాని 1754, ఫహాద్ 2227, అనువర్ధిక 2872, ఫైజాఆఫ్రీన్ 3020, మైథిలి 3109, పూజిత 3299, లబనా అంజుం 3606, నిత్యశ్రీ 3612, ఆఫీయా 3847, జుబియా ఉరూజ్ 4164, హర్షిత శ్రీ 4800, అర్షియా 4828, ఆఫ్రాముష్కాన్ 4974 మార్కులు పొందారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థు లను అకాడమీ యాజమాన్యం అభినందించారు.

ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపాలి



మునుగోడు : మాట్లాడుతున్న మల్లేష్‌యాదవ్

మునుగోడు : విద్యావనరుల కల్పన, నిరుద్యోగ యువతి, యువకుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు ఉన్న వారినే శాసన మండలికి పం పాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరటి మల్లేష్‌యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకులతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలో జరుగ నున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల బరిలో నిలిచిన పాలకూరి అశోక్‌గౌడ్‌కు బీసీ సంఘం పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు తండు శివ, కాసాని శివాజీ, పృథ్వీ, వంశీ, మహేష్, సాయికృష్ణ, శంకర్, లవకుమార్, శివారెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

పాలకూరి అశోక్‌కుమార్‌కు మద్దతు

నల్లగొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కుమార్‌గౌడ్‌కు నిరుద్యోగ హక్కుల వేదిక సంపూర్ణ మద్దతు తెలుపు తున్నట్లు నిరుద్యోగ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి తండు వంశీ తెలిపారు. శనివారం పట్టణంలో వాక ర్స్‌ను కలిసి అశోక్‌గౌడ్‌ని గెలిపించాలని ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట నిరుద్యోగ హక్కుల వేదిక నేతలు తండు శివ, కాసాని శివాజీ, తండు పృథ్వీ, వంశీ, మహేష్, సాయికృష్ణ, శంకర్, లవకుమార్, శివరెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.

'డబుల్ అమౌంట్' బాధితులు సంప్రదించాలి

మర్రిగూడ : నాంపల్లి సర్కిల్ పరిధిలో గల నాంప ల్లి, మర్రిగూడ, చింతపల్లి మండలాలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు డబుల్ అమౌంట్ స్కీమ్‌లో నగదు పెట్టి మోసపోయిన బాధితులు నేరుగా మర్రిగూడ పోలీస్‌స్టేషన్ లేదా నాంపల్లి సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని నాంపల్లి సీఐ ఎ.నవీన్‌కుమార్ తెలిపారు. శనివారం నాంపల్లిలోని సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మోసపూరిత ప్రకటనలు చేసి మోసగించిన వ్యక్తిపై గత ఏడాదిలోనే కేసు నమోదైందని, బాధితులు ఎవరైనా అనివార్య కారణాలతో స్టేషన్‌లో సంప్ర దించని, న్యాయం పొందని బాధితులు వారి పూర్తి డబ్బుల వివరాలను, డాక్యుమెంట్లను అందిస్తే త్వరితగతిన నిందితులపై కోర్టులో చార్జ్‌షీట్ వేయ డంతో పాటు బాధితులకు సత్వర న్యాయం పొం దేందుకు వీలు ఉంటుందన్నారు. ఆయన వెంట మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

శాలిగౌరారం : మండలంలోని చిత్తలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999-2000 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళ నాన్ని నిర్వహించారు. విద్యార్థులు 25సంవత్స రాల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా, ఆత్మీయంగా పలుకరించుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూలమా లలు, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థు లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రైతు సంక్షేమం సాధ్యం

కేతేపల్లి : కాంగ్రెస్‌తోనే రైతు సం క్షేమం సాధ్యమవుతుందని కాంగ్రె స్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేం ద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. పదేళ్ల పాలనలో ఏనాడు రైతు సంక్షేమాన్ని పట్టించుకోని బీఆర్‌ఎస్ నాయకులు ధాన్యం కొనుగోళ్ల గురించి నేడు ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద రూ.7500కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీని ఖచ్చితంగా అమలు చేస్తామ న్నారు. ప్రతి పంటకు మద్దతు ధర ఇచ్చేందుకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బీఆర్‌ఎస్ పార్టీకి లేదన్నారు.

ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని ఆ పార్టీ నాయకుడు గోలి మధుసూ దన్‌రెడ్డి కోరారు. శనివారం పట్టణంలో ఆయన ప్రేమేందర్‌రెడ్డికి ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట నాయకులు పగిడి మహేష్, రవికుమార్, కంచనపల్లి మహేష్, మంగలిపల్లి కిషన్, శ్రీకాంత్, మిర్యాల యాదగిరి, నార బోయిన వెంకన్న ఉన్నారు.

ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : టైలరింగ్ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో పాటు ఇళ్లను నిర్మించి ఇవ్వాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దండెపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీరామ దాసు వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతిని నిర్వ హించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్య క్రమంలో అద్దంకి నర్సింహ, పోలె సత్య నారాయణ, రావర్తి లక్ష్మీనారాయణ, తాడూరు సంతోష్‌కుమార్, వేణు, గోపి, శంకర్, సాగర్, యాదగిరి, రాము, చారి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల పరిధిలోని గడ్డం వారి ఎడవల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తలారి ఊషయ్య ఇటీవల పిడుగుపాటుతో తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. ఊషయ్య నిరుపేద కావడంతో కొం డిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమె రికా ట్రస్టు సభ్యులు మృతుడి కుటు ంబానికి శనివారం రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాతి పాండు, బల్గూరి వెంకన్న, నాతి గణేష్ గ్రామ గీత కార్మిక సంఘం అధ్య క్షుడు కర్నాటి పెద్దగిరి, గౌని భిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.